సమస్యలన్నీ పరిష్కరిద్దాం- గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: అందరి సమస్యలు ఒక్కొక్కటిగా పరిశుద్దామని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాలన సాగిద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. పిలుపుని చ్చారు. శనివారం నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ ప్రాంతాల నుంచి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు చేత వినతి పత్రాలను స్వీకరించారు. అప్పులు ఊబిలో కూరుకుపోయి కకలా వికలమైన రాష్ట్రాన్ని ఏడాది కాలంలో ఒక గాడిలో పెట్టడానికి సమయం సరిపోతుందని, ఇకనుంచి ఎన్ని సమస్యలు ఉన్నా, కష్టాలు ఉన్న ప్రజా సమస్యలపైనే దృష్టి సాదిస్తానని, అంచెలంచెలుగా అందరి సమస్యలు పరిష్కరించి అందరికీ అండగా నిలబడతానని ఆయన భరోసా ఇచ్చారు. అయితే అభివృద్ధి, సంక్షేమం సమపాలనలో నడిపించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని, గ్రా మాల్లో ప్రజలు కూడా జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని, అవసరమైన నిధులు తాను తీసు కువస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాలు అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు.

నిషేధిత పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ కృష్ణప్రసాద్

విశాలాంధ్ర-మందస: నిషేధిత పదార్థాలు విక్రయిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని మందస ఎస్.ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం, మందసలోని పలు షాపుల్లో పోలీస్ జాగి లా లతో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర నిషేధిత పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యా సంస్థలకు వంద మీటర్ల దూరంలో గల షాపులలో పాన్ పరాగ్, గుట్కా, సిగరెట్, మత్తు పదార్థాలను విక్రయించకూడదని షాపు యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు మందస పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వంశధార గట్టుపై అక్రమ చెట్లు తోటలు పెంపకాలు

విశాలాంధ్ర-జలుమూరు: వంశధార ప్రధాన ఎడమ కాలువపై అక్రమ తోటలో చెట్లను భారీగా పెంప కం జరుపుతున్నారు. ఈ చెట్లు వలన గట్లు గండి కొట్టే ప్రమాదం ఉందని ఆ ప్రాంత రైతు లు వాపోతు న్నారు. కొన్ని సంవత్సరాల నుండి ఇలా జరుగుతున్న గట్టుకు నష్టం కలుగుతున్న అధికారులు పట్టించు కోకపోవడంపై అనేక విమర్శ వినిపిస్తున్నాయి. ఎంతో ఉన్నతమైన ఈ గట్లను ఇలా ఆక్రమణ గరవుతుంటే కొద్దికాలంలో గట్ల పూర్తి గా పాడవు తాయని పలు రైతులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి గట్లను పరిరక్షించాలని పలు ప్రాంత రైతులు కోరారు.

ఇళ్ల పట్టాల పంపిణీకి జాబితాలు సిద్ధం చేయండి

- అధికారులతో సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీకి స్థలాలను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చనాయుడు అన్నారు. శనివారం నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో టెక్కలి, నందిగాం, పలాస రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం గృహ నిర్మాణ లేఅవుట్లు లో ఎంత మంది భ్ధిదారులు ఇల్లు నిర్మించుకోనున్నది, నిర్మాణం జరపవలసిన లబ్ధిదారులు వివరాలును తెలియజేయాలని అధికారులను ప్రశ్నించేరు. నందిగాం మండలంలో 1453 గృహాలు అర్హులకు మంజూరు చేయగా,236 మంది లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్టారని, ఇంకా 1021 ఇల్లు స్థలాలు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత ఇంటి కల సకారానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని నిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులు జాబితాను సమగ్ర ప్రణాళికతో తయారు చేయాలని టెక్కలి. పలాస రెవెన్యూ డివిజన్ డివిజనల్ అధికారులు ఎం కృష్ణమూర్తి వెంకటేశులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో గిరిజనులకు అవస్థలు

-మాజీ ఎంఎల్ఏ రెడ్డి శాంతి

విశాలాంధ్ర కొత్తూరు. కొత్తూరు మండలంలోని గొట్టిపల్లి పంచాయతీలో గొట్టిపల్లి చుట్టుపక్కల కొండల నడుమ.గల పలు గిరిజన గ్రామస్థులు రేషన్ కోసం అవస్థులపడుతున్నారు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వారిని శనివారం కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాళ్ళు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు సుమారు రెండు మూడు రోజుల నుండి గొట్టిపల్లె రేషన్ డిపోకు రావటం వెళ్ళటం జరుగుతుందని పలుమార్లు తిరగాల్సి వస్తుంద న్నా రు. రేషన్ అందక అందిన తర్వాత అక్కడి నుండి తమ గ్రామాలకు తీసుకు వెళ్ళటం కష్టమ వుతుంద న్నారు. డబ్బులు ఉన్నవారు ఆటోలు కట్టించుకు వెళ్తున్నారని అవకాశం లేని వారు నెత్తిన మూట పెట్టుకుని కొండల మధ్య నడకధారిన మోసు కెళ్తున్నామని ఆమె దగ్గర గిరిజనులు వాపోయారు. మా జీ.ఎంఎల్ఏ రెడ్డి శాంతి వెంట వైసిపి నేత. ..పి.ఏ.సిఎస్ మాజీ చైర్మెన్. చింతాడ.. సూర్యనా రాయణ వైసిపి. మండల కమిటీ .అధ్యక్షులు జి. ఆనంద్ రావు తదితరులున్నారు

మోహనరావు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట: శ్రీశయన సంఘ నాయకులు, తాపీ మేస్త్రీల సంఘం మాజీ అధ్యక్షుడు తోట మోహనరావు మృతి పట్ల విశాఖపట్నం శ్రీశయన సంఘం అధ్యక్షుడు తోట వాసుదేవరావు, విజయనగరం శ్రీశయన సంఘం నేత, రచయిత యాగంటి రవి, కేంద్ర శ్రీశయన సంఘం గౌరవ అధ్యక్షుడు దేవాడ మోహనరావులు శనివారం కలిసి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మోహనరావు సేవలను కొనియాడారు. ఆ కుటుంబానికి భగవంతుడు మంచి ధైర్యం ప్రసాదించాలని కోరారు.

పీఏసీఎస్ అధ్యక్షులుగా గోళ్ళ సింహాచలం

విశాలాంధ్ర-హిరమండలం: మండలం లోని ప్రాథమిక పరపతి కోపరేటివ్ సొసైటీ సంఘం అధ్యక్షులు గా మండలం లోని అక్కరావల్లి పంచాయతీ కి చెందిన గోళ్ళ సింహాచలం ను రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం నియమించినట్లు శనివారం విలేకరులకు తెలిపారు. ఎప్పటివలె త్రిసభ్య కమిటీ ని ప్రభుత్వం పీఏసిఎస్ కు నియమించింది. డైరెక్టర్ లుగా మండలం లోని పింద్రువాడ పంచాయతీ కి చెందిన కరణం శశి భూషణ్ రావు ను, రుగడ గ్రామానికి చెందిన గంగు మాధవరావు ను నియమించింది. ఈ సందర్భంగాపీ ఏ సి ఎస్ అధ్యక్షులుగా నియమితులు అయిన గోళ్ళ సింహాచలం మాట్లాడుతూ అధ్యక్షులుగా నన్ను ఎంతో నమ్మకంతో నియమించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ను, ఎంపీపీ తులుగు మేనకా తిరుపతిరావు మాస్టర్ ను ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. ఈ పదవి ఒక ఏడాది పాటు కొనసాగుతుందని కొనియాడారు.

అక్రమ లే అవుట్‌లపై కఠిన చర్యలు : మున్సిపల్ కమీషనర్ రామారావు



విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ లేఔట్ లు వేసి ఇళ్ల స్థలాల అమ్మకాలు జరిపినా, ప్లాన్ అనుమతులు లేకుండా భవనాలు నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు హెచ్చరించారు. పారిశుద్ధ్య పర్యవేక్షణ పర్యటన లో భాగంగా శనివారం ఎంపిడిఓ కార్యాలయం రోడ్డు, కే టి రోడ్డు జంక్షన్, 21 వ వార్డు గాంధీ నగర్, పాత బస్టాండ్, పద్మనాభ పురం కాలనీ, తాళ్ల భద్ర తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు పారిశుద్ధ్య కార్మికులకు మరియు శానిటేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. 21 వ వార్డు గాంధీ నగర్ కాలువలలో పూడికతీత పనులను పర్యవేక్షించారు. పద్మనాభపురం కాలనీ తాళ్లబద్ర తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాళ్లబద్ర ఉప్పరపేట ప్రాంతాల్లో అక్రమంగా లేఔట్ లు వేస్తున్న విషయాన్ని గుర్తించి సంబంధిత టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తగు చర్యలు తీసుకునేందుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన యువ నాయకుడు కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-జలుమూరు: రెండు రోజుల క్రితం మరణించిన గర్భిణీ పట్ట అరుణ కుటుంబ సభ్యులను శని వారం మధ్యాహ్నం నరసన్నపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులందరిని మా తరఫున అన్ని విధాలు ఆదుకుంటామని చైతన్య కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆయనతోపాటు మాజీ ఎంపీ బగ్గు రామకృష్ణ, స్థానిక సర్పంచ్ రవి, అల్లాడపేట సర్పంచ్ ప్రతినిధి కళ్యాణం శ్రీనివాసరావు, ధర్మాన జగన్ పలువురు నేతల పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు జిల్ల బీజేపీ అధ్యక్షులు సిరిపురం పరామర్శ

విశాలాంధ్ర కొత్తూరు . కొత్తూరు మండలం మెట్టూరు గ్రామం సర్పంచ్ ప్రతినిది మొజ్జాడా చక్రపాణి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు . ఆ కుటుంబ సభ్యులను.శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిదంగా ఆకుల తంపర గ్రామంలో మాజీ వి.ఆర్వో వసల రామారావు మరణ వార్త విని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు కొత్తూరు మండల బిజెపి అధ్యక్షులు బురాడ భాస్కరరావు గారు,కాపల దమయంతి,చల్లా ఈశ్వర్ , గోపాలకృష్ణ , కుమారస్వామి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

భూ సేకరణపై కేంద్రమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలి

వామపక్ష నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మందస: కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో బలవంతపు భూ సేకరణ ఎందుకు చేస్తున్నారు..? ఉద్దానంలో ఎందుకు విధ్వంసం సృష్టిస్తున్నారో..? జిల్లాకు చెందిన కేంద్ర పౌర,విమానయాన శాఖా మంత్రి కింజరాపు.రామ్మోహన్నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని వామపక్ష నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల.మాధవరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోనారి.మోహన్ రావు, లిబరేషన్ పార్టీ నాయకులు.మద్దిల.రామారావులు డిమాండ్ చేశారు. బలవంతం భూసేకరణ ఆపాలని కోరుతూ శనివారం మందస మండలం రాంపురం, బిడిమి గ్రామాల్లో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేకపోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొమర.వాసు, జోగి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన చైతన్య యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలను రైతాంగంపై, భూములపై ఎందుకు పంపిస్తున్నారని వారు ప్రశ్నించారు. దేశంలో ఢిల్లీ, బెంగుళూరు, బొంబాయి, విశాఖపట్నం మొదలగు నగరాల్లో ఎయిర్ పోర్ట్ లకు అనుబంధంగా కార్గో ఎయిర్ పోర్ట్ లు ఉన్నాయని దేశంలో ఎక్కడా కూడా ప్రత్యేకంగా కార్గో ఎయిర్ పోర్ట్ లు లేవని మరి ఇక్కడ ఎందుకు కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో భూములు సేకరించడానికి ప్రయత్నిస్తున్నారో మౌనం వీడి ప్రజలకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానాలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోనే అతి పెద్దదైన ఢిల్లీ ఎయిర్ పోర్ట్ కు అనుబంధంగా ఉన్న కార్గో ఎయిర్ పోర్టు 150 ఎకరాల్లో మాత్రమే ఉన్నదని గుర్తు చేశారు. జాతీయ అవార్డులు అందుకుంటున్న పలాస జీడి పప్పును కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో విధ్వంసం ఎందుకు సృష్టిస్తున్నారో అర్థం కావటం లేదని అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో లక్షలాది చెట్లను నరకడం వల్ల పర్యావరణ పరంగా జిల్లాకు తీరని ముప్పు ఏర్పడుతుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భూములు బలవంతంగా లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం లక్షలాది చెట్లు నరకడం పాలకులు చేస్తున్న అభివృద్ధా.. లేదా విధ్వంసమా.. ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న మీరు జిల్లా ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తేలేదు సరే కదా నేడు కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ప్రజల భూములు కార్పొరేట్లకు ఎందుకు కట్టబెడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా ప్రజల మద్దతుతో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్గో ఎయిర్ పోర్ట్ పోరాట కమిటీ నాయకులు వి.కుసుమ, కె.రమేష్,జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, బత్తిని లక్ష్మణ్, సిఐటియు నాయకులు యన్. గణపతి,జోగి.కోదండ, పత్తిరి దానేసు,జె.భూపతి ,డి.హరికృష్ణ,నీలకంతం,కోర్ల హేమరావ్ చౌదరి,ఎం, సంతోష్ నల్ల.హడ్డి, వెంకట్రావు చిత్త.గున్నయ్య తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో ఎరువులకు కొరత లేదు

- ప్రతీ రైతు కావలసిన ఎరువులు తీసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం వెల్లడించారు. ప్రతీ రైతు తమకు కావలసిన ఎరువులు తీసుకోవచ్చున్నారు. ఎరువులకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు కావలసిన ఎరువులు ప్రభుత్వం 50శాతం ప్రైవేటు వర్తకులు 50శాతం సొసైటీస్ లేదా రైతు సేవా కేంద్రాలకు అందజేయడం జరుగుతుం దని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో యూరియా 10583 ఎంటీ ఎస్, డి.ఏ.పి 6402 ఎంటీఎస్, పోటాష్ 922 ఎంటీఎస్, కాంప్లెక్స్ 3084 ఎంటీఎస్, సూపర్ పాస్పేట్ 842 ఎంటీఎస్ సరఫరా చేయ డం జరిగిందన్నారు. ఇందులో రైతు సేవా కేంద్రాలకు 50శాతం పం పిణీ చేయడమైనదని వివరించారు. ప్రస్తుతం ఈ నెల 11 నాటికి ఏపీ మార్క్ఫెడ్ వద్ద ఉన్న నిల్వలు యూరియా 5692.365 ఎంటీ ఎస్. డి.ఏ.సి 215. 0 ఎంటీఎస్., 5 292. 0 ఎంటీఎస్. అందుబా టులో ఉందన్నారు. ఇప్పటి వరకు ఈ నెల 5 నాటికి జి. సిగడం మండలంలో యూరియా 314. 595 ఎంటీఎస్. డి.ఏ.పి 302 25 ఎంటీఎస్, పొటాష్ 25. 0 ఎంటీఎస్, 129. 25 ఎంటీఎస్. ఎస్ఎస్పీ 17. 0 ఎంటీఎస్. 2 788.095 ఎంటీఎస్ సరఫరా అయినట్లు వివరించారు. జూలై 5 నాటికి జి. సిగడం మండలంలోని రైతు సేవ కేంద్రాలు ద్వారా ఇప్పటి వరకు యూరియా 239 ఎంటీఎస్. డి.ఏ.పి 80.0 ఎంటీఎస్., మండల వ్యవసాయ అధికారి ప్రతిపాదనలు మేరకు మొత్తం 319.76 ఎంటీఎస్, సరఫరా చేయడమైనదని, ఇంకా ఈ వారంలో యూరియా 140.0 ఎంటీఎస్. సరఫరా చేయడానికి మార్క్ఫెడ్ ద్వారా ప్రతిపాదనలు చేయడమైనదని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1 నాటికి ప్రారంభ నిల్వ సుమారు 15129 ఎంటీఎస్, జూలై 10 నాటికి సరఫరా అయినాయని, 21835 ఎంటీఎస్, అమ్మకాలు జరిపినవని, 7583 ఎంటీఎస్. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువులు 29382 ఎంటీఎస్ (రిటైలర్ మరియు హోల్ సేల్) ఉన్నట్లు వివరించారు. జిల్లాలో ఎరువుల అధిక ధరలు నియంత్రణకు అంతర్గత బృందాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ చేసి చర్యలు తీసుకోబడినవని, ఎరువులు వినియోగదారులకు ఎంఆర్పి ధరలకే అమ్మకాలు జరపవలసినదిగా ఆదేశించడమైనదని తెలిపారు. లేని యెడల చర్యలు తీసుకొనబడునని వెల్లడించారు. పై విషయమై ప్రసుతం ఉన్న నిల్వలు, కావలసిన ఎరువుల విషయమై రాష్ట్ర కార్యాలయంనకు ప్రతిపాదనలు పంపడమైనదని, జిల్లాలో ఎటువంటి ఎరువులు కొరత లేదని తెలియచేశారు.

సంస్థ గుర్తింపు కార్డునూ పరిగణలోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులందరకు 3 సెంట్ల స్థలం ఇవ్వడానికి సంకల్పించిన నేపథ్యంలో, అక్రిడేషన్‌తో పాటు సంస్థ గుర్తింపు కార్డు ఉన్న విలేకరులను కూడా పరిగణలోకి తీసుకోవాలని టెక్కలి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సుంకు గోపీనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, అర్థం- పర్థం లేని జీవోల వల్ల చిన్న మధ్యతరగతి గ్రామీణ విలేకరులకు అక్రిడేషన్లు పొందడం సాధ్యం కాలేదని తెలిపారు. అక్రిడేషన్ ఉన్న విలేకరులతో సమానంగా, సంస్థ గుర్తింపు కార్డు ఉన్న విలేకరులు కూడా వార్తలు సేకరిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తుండడం జరుగుతూ ఉందని అన్నారు. కాబట్టి అక్రిడేటెడ్ విలేకరులతో సమానంగా సంస్థ గుర్తింపు కార్డు ఉన్న విలేకరులను కూడా పరిగణించి అందరికీ మూడు సెంట్లు స్థలం కేటాయించాలని ఆయన కోరారు. ఈ విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడానికి సంస్థ గుర్తింపు కార్డు ఉన్న విలేకరులందరూ, నిమ్మాడ క్యాంప్ కార్యాలయానికి రేపు బయలుదేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చొర్లంగి పీ హెచ్ సి వైద్యాధికారిగా డా కిలారి అనూష

విశాలాంధ్ర-హిరమండలం.. మండలంలోని చొర్లంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు రెండో వైద్యా దికారీగా డా. కిలారి అనూష శని వారం పీ హెచ్ సి లో బాధ్యత లు స్వీక రించారు. ఈమె కొత్తూరు కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రి నుండి ఇటీవల బదిలీలలో బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన వైద్యాధి కారి డా. ఎం యశ్వంత్ కుమార్ బదిలీ పై వెళ్లారు. ఇప్పుడు ఇక్కడ ఎప్పటిలాగానే ఇద్దరు వైద్యాధి కారులు డా కే సంతోష్ కుమార్, డా. కే అనూష రోగులకు సేవలు అంది స్తున్నారు.

నిర్వాసితులకు న్యాయపరమైన సహకార అందిస్తాం

- జనసేన పార్టీ నాయకులు బాలరాజు

విశాలాంధ్ర-మెలియపుట్టి: ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్వాసితులకు జనసేన పార్టీ తరఫున న్యాయపరమైన సహాయ సహకారాలు అందించేందుకు జనసేన పార్టీ నాయకులు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, భవానీలు తగిన ఏర్పాట్లు చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు తెలిపారు. సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి భవానీల నేతృత్వంలో మెలియాపుట్టి మండలం, చీపురుపల్లి గ్రామంలో శ్రీకాకుళం లీగల్ టీం సభ్యులు వడ్డేపల్లి జ్యోతిర్మయి, గొంటి చంద్రమోహన్, అంకదాల వేణుగోపాలరావులు శనివారం గ్రామస్తులతో సమావేశమై నిర్వాసితులు న్యాయపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లీగల్ టీం సభ్యులు మాట్లాడుతూ ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్వాసితులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన ప్రతి సమస్యను సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, భవానీల ద్వారా తాము సేవలందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక సర్పంచ్ యావ్వరి ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు బాలరాజు, తిరునగరి ప్రసాద్, దొర విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నందిగామ సింహాద్రి, సిగిలివలస వీరస్వామి, సిరియాల బెనర్జీ తోపాటు యువకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులున్నారు.

అభివృద్ధి సంక్షేమం తోనే రాష్ట్ర అభివృద్ధి : మంత్రి అచ్చంనాయుడు

విశాలాంధ్ర సంతబొమ్మాళి. అభివృద్ధి సంక్షేమం తోనే రాష్ట్రం దశదిశల అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు అన్నారు. శనివారం సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో రహదారులతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి గాలికి వదిలేసిందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత, ఎన్నికలలో ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తూ ఉన్నామని వివరించారు. ఇప్పటికే పెన్షన్ తో పాటు గ్యాస్ ఇటువంటి పథకాలు అందించామని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, మిగతా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేసారు. అంతకుముందు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన ప్రజా అభివృద్ధి పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అందించే పథకాలపై అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-టెక్కలి: కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు అందించే పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడుగూరి రాజేష్ అన్నారు స్థానిక నియోజకవర్గ బ్రాహ్మణ సేవాసంఘ కార్యాల యం లో వడుగూరి రాజేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నా యుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బ్రాహ్మ ణులకు అందించే అనేక రకాల సంక్షేమ పథకాలపై ఇటు బ్రాహ్మణ సొసైటీల ద్వారా మహిళ లకు రుణ సౌకర్యం, యువ తకు రుణాలు ఏర్పాటు చేయడం వంటి అనేక రకాలుగా పథ కాల పేద బ్రా హ్మణ కుటుం బాల కు సహాయం చేస్తున్నారు .దీనిపై త్వరలో టెక్కలి నియోజక వర్గంలో ఉన్న అన్ని బ్రాహ్మణ కుటుంబాల ప్రతి ఇం టి వద్దకు వెళ్లి వారికి ఈ పథకాల పై అవ గాహన కల్పించి ప్రతి బ్రాహ్మ ణ కుటుంబం లబ్ధిపొందేలా చెయ్యాలని ఉద్దేశంతో త్వరలో ఈఅవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-కవిటి: సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలం లోని జగతి గ్రామంలో నిర్వహించిన స్వపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో జగతి కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన ప్రగతి, సంక్షేమాన్ని వివరించారు. ఇప్పటికే చాలా వరకు సమస్యలను ప్రాధాన్య త క్రమంలో పరిష్కరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత : సర్పంచ్ నారాయణస్వామి

విశాలాంధ్ర-కవిటి: పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు శనివారం బెజ్జిపుట్టుగ పంచాయతీ పరిధిలో గల పీకే పాలెంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వీధులను శుభ్రపరిచారు.నాలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళపొదలను ప్రోక్లైనేర్ సహాయంతో తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి. చిన్నారి, వైస్ ఎంపీపీ కర్రీ గోవయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై మత్స్య పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని మత్స్యశాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బందరువానిపేట గ్రామానికి చెందిన 52 మంది మత్సకారులకు రూ.67, 85,100 విలువైన నెట్‌లు, ఇంజన్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీ ఎం ఎం ఎస్ వై) కింద 40 శాతం సబ్సిడీతో పాటు జిల్లా పరిపాలన ద్వారా అదనంగా మరో 10 శాతం సబ్సిడీ కల్పించి మొత్తం 50 శాతం సబ్సిడీతో ఈ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తోంది. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి అహర్నిశలు ప్రజల కోసం శ్రమిస్తున్నారు. నేడు మత్స్యకారుల ముఖాల్లో చిరునవ్వు చూడటం నా రాజకీయ జీవితంలో మరిచిపోలేని రోజు అని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ రమణయ్య, టీడీపీ నాయకులు, రూరల్ టీడీపీ ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొత్తూరు జూనియర్
సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
IA. 227/2024,IA.229/2024లో O.S 9/2021

B10:
బోదెపు సత్యన్నారాయణుడు
-పిటీషనర్/వాది
మరియు
బోదెపు చిన్నమ్మడు మరియు వగైరా
-రెస్పాండెంట్లు, ప్రతివాదులు

పై దావాలో వాది, ప్రతివాదులపై పార్టీషన్ దావా వేయగా మొదటి ప్రతివాది బోదెపు చిన్నమ్మడు మరియు రెండొవ ప్రతివాది మజ్జి సరోజినమ్మ మరణించగా వారి యొక్క వారసులు అయిన మజ్జి దివాకరరరావు, పడాల పద్మిని మరియు బోదెపుమణిలను వా రసు లుగా చేర్చినందునకు పై కోర్టులో దావాలో చేర్చుటకు పిటీషనలు వేసియున్నందున వార సులు అయిన మీరు అనగా మజ్జి దివాకర రావు S/o విఠల్‌ప్రసాద్ రావు వడ్డం గి గ్రామ ము, బామిని మండలం , మన్యం పార్వతీ పురం జిల్లా , పడాల పద్మిని w/o కొండల రా వు చిన్న బజారు వీధి, బొబ్బిలి టౌన్ విజయన గరం జిల్లా బోదెపు మణి రంజిత్ అగ్రహారం వీధి, బొబ్బిలి , విజయన గరం జిల్లా వారిని D8 to D10గా ఈ నోటీసు ద్వారా తేదీ: 18-07-2025దిన కోర్టు ముందు ఉదయం 10.00 నుండి 10- 30ని.లకు మీరు గాని మీ తరుపు న్యాయవాది గాని హాజరుపడి మీ యొక్క వాదనలు వినిపిం చగలరు లేనియడల పై పిటీ షన్‌ను శ్రీ కోర్టు వారి పరిశీలించితగు ఆర్డర్ పాస్ చేయగల రని ఈ నోటీసు ద్వారా తెలియజేయు చున్నారు.

ఇట్లు
వాది తరుపు న్యాయవాది
గేదెల సూర్యారావు
పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా

కూటమి మోసాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలి

బాబు షూరిటీ- మోసం గ్యారంటీ విస్తృత సమావేశం

విశాలాంధ్ర-టెక్కలి: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి నేతలు మర్చిపోయారని, కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు విస్తృతంగా ఇంటింటికి వివరించాలని వైసిపి నాయకులు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ డిప్యూటీ సీఎం మరియు జిల్లా ఇన్చార్జ్ ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బాబు షూరిటీ ం మోసం గ్యారంటీలో భాగంగా మండల కేంద్రంలో శనివారం వైసీపీ విస్తృతస్థాయి సమావేశం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యం లో ఘనంగా ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ స్పీకర్, డిప్యూటీ సీఎం తోపాటు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎమ్మెల్సీ నర్తు రామారావు వైకాపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడుతూ కూటమి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మోస పూర్విత వాగ్దానాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ను నిలువునా దగా చేశారని, బాబు మోసాలు గురించి ఇంటింటా వైసిపి శ్రేణు లు వివరించాలని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పార్టీలక తీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరిగాయని, చంద్రబాబు పాలనలో మోసం గ్యారంటీ అని వివరించారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో కూడా రెడ్ బుక్ పరిపాలనే కొనసాగుతుందని మండిపడ్డారు. కుట్ర రాజకీయాలతో వైసీపీ శ్రేణులు పై ఎక్కడపడితే అక్కడ బెదిరిస్తూ కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టినా ఎంత బెదిరించినా.. వైసిపి నేతలు వెంట్రుక కూడా ఏమి చేయలేరని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం మరలా వచ్చి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటే కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మోసాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు గురించి, ఆ హామీలు ఏమయ్యాయని, కనీసం చెప్పిన విధంగా ఏ ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ఏం చేస్తున్నా రని ప్రశ్నించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లే కుండా ఉండేది ఒక్క వైసీపీ ప్రభుత్వంలోనైనని ధైర్యంగా చెప్పవచ్చని అన్నారు. ప్రజ లకు ఏమి కావాలని గ్రహిం చి పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికే సమన్యాయం చేస్తూ పరిపాలన అందించేది వైసిపి ప్రభుత్వమేనని, అలాంటి గొప్ప ముఖ్య మంత్రి ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి ధైర్యంగా వెళ్లగలుగుతున్నామంటే ఆది వైకాపా జగన్మోహన్ రెడ్డి పాలన వల్లేనని చెప్పుకొచ్చారు. ఏడాది పాలనపై నియో జకవర్గాలలో గ్రామాలలో మీరు చేసిన అభివృద్ధి పనులను సూపర్ సిక్స్ వథకా లను ప్రతిదీ ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని తెలియ జేశారు. మరలా ప్రజలందరికీ మేలు జరగాలంటే కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను అరాచకాలను మోసాలను ఇంటింటికీ తెలియపరచి, మరల వైకాపా పార్టీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించే విధంగా చూడాలని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మం డలాల జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాన కోసం రైతాంగం ఎదురుచూపులు

వర్షాలు లేక బీటలు వారుతున్న పొలాలు

కరువు చాయలపై రైతులు ఆందోళన

విశాలాంధ్ర-పలాస-మందస: రాష్ట్రంలో జూన్ నెలలో బుతుపవనాలు ప్రవేశించిన వర్షాలు కానరావడం లేదు. ఆకాశంలో మబ్బులు తప్ప వర్షాలు లేవు. రుతుపవనాలు ప్రవేశించి నెల రోజులు గడిచిపోయిన వర్షాలు కురియకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. దుక్కిలు దున్ని వరి నారు పెంపకం కోసం పొలాల్లో చల్లిన వరి విత్తనాలు మొలక దశలోనే నీరు లేక నారు తీవ్రమైన ఎండలకు ఎండిపోతున్నాయి. దీంతో రైతాంగంలో ఆవేదన వ్యక్తం అవుతోంది. పొలాల్లో వరి విత్తనాలను ఎదలు చల్లిన నీరు లేక పొలాలు బీటలు వారుతున్నాయి. మరో పక్క జూలై నెల ప్రారంభం నుంచి తీవ్రమైన ఎండలు ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షాలు పడకపోవడం సాగునీటి చెరువుల్లోనూ కాలువలను నీటి నిల్వలు లేకపోవడంతో పలాస నియోజకవర్గం పరిధిలోని పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాల్లోని కరువు చాయలు అలము కున్నాయి. రైతాంగంకు చెందిన పొలాల్లోని వరి నారు.. ఎదలు చల్లిన పొలాల్లోనే మొక్క దశలోనే వరి చేలు నీరు లేక ఎండిపోతున్నాయి. దీంతో రైతులు దిగాలు పడుతు న్నారు. అలుగాలం కష్టించి పని చేసిన రైతాంగానికి ఈ ఏడాది కూడా కడ గండ్లు తప్పవని దిక్కులు చూస్తున్నారు.

ఉద్యోగ సంపాదనకు పేదరికం అడ్డు కాదు

రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించిన పిడి మందస విద్యార్థిని

విశాలాంధ్ర-మందస: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత చదువులు కష్టపడి చదివి ఉద్యోగ సంపాదనలో పేదరికం అడ్డురాదని కష్టపడి చదివితే ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించవచ్చునని మందస మండలం పిడి మందస గ్రామానికి చెందిన సేనాపతి భవాని నిరూపించారు. ఈమె భర్త గిరిబాబు. భార్యాభర్తలు ఇద్దరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ సంపాదన కోసం ప్రతిభ కనబరిచేందుకు విద్యా సాధన చేశారు. భవాని ప్రభుత్వం విడుదల చేసిన స్త్రీల కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఈమె ఇదే కేటగిరీలో మొదటి ర్యాంకు సంపాదించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షలో స్త్రీల విభాగంలో 154 మార్కులు సంపాదించారు. ఈమె టీచర్ ట్రైనింగ్ కూడా పొందారు ఈమె భర్త కూడా టీచర్ ట్రైనింగ్ అయ్యారు వీరిద్దరూ డీఎస్సీ పరీక్షలు కూడా రాశారు కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన భవాని డిగ్రీ ప్రైవేటుగా చదివారు ఈమె అత్త వారు ఇదే గ్రామానికి చెందినవారు కన్నవారు ఇదే పంచాయతీలోని మధ్య గ్రామం ఈమె తల్లిదండ్రులు భారతి శ్యామల రావు రోజువారి కూలీలు తన ప్రతిభకు కన్నవారు అత్తవారు భర్త ప్రోత్సాహంతోనే ఈ ఉద్యోగాన్ని సాధించినట్లు ఆమె తెలిపారు

'వీధి మధ్యలో కరెంట్ ఫోలు పక్కకు మార్చండి'

విశాలాంధ్ర. కొత్తూరు : కొత్తూరు స్థానిక రెల్లి వీధికి అనుకోని ఉన్న బీసీ కాలనిలో ప్రధాన రహ దా రి మార్గం స్థానిక ఎంపీపీ సందర్శించగా రోడ్డుకు మధ్యలో కరెంట్ ఫోల్ అడ్డుగా ఉన్న.విషయాన్ని దీని స్థానిక ప్రజానీకం ఆయన దృష్టికి తెచ్చారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.అడ్డంగా ఉన్న కరెంటు ఫోలు ప్రక్కకు మార్చాలి అని ప్రజానీకం స్థానిక వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసీ వరప్రసాద రావుకు విన్నవించుకున్నారు. దీనిపై అధికారులతో ప్రస్తావించినారు. సాధ్యమైనంత వరకు వెంటనే కరెంటు ఫోలు ప్రక్కకు వేయుటకు మీకు సహకరిస్తాం. అని వెంటనే పరిస్కారం కు ప్రయ త్నాలు చేయాలని తెలిపారు.ఈ పర్యటన లో షేమ్మనా ఉదయ్, పట్ట భాష్కరరావు, గేదిల వెంకటికృష్ణ, ఊర్లపు కృష్ణా రావు,ఆగతముడి రామారావు, మరియు స్థానిక ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

నిబంధనలను పాటించని కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

విశాలాంధ్ర-పలాస: ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్న సూర్య తేజ కళాశాలను గుర్తింపు రద్దు చేయాలని ఏఐ ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేం ొకు శనివారం పలాసలో కళాశాలను సందర్శిం చి సెలవు దినం రోజు తరగతులు నిర్వహిస్తున్న సూర్య తేజ జూనియర్ కళాశాలపై చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి మాట్లాడుతూ.. ప్రభు త్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న అధికారుల స్పందన కరువైందని మండి పడ్డారు. విద్యార్థులకు సెలవు దినం నాడు తరగతుల నిర్వహించి యంత్రాలుగా తయారు చేస్తున్నారని అన్నారు. కనీసం ఆడుకోవడానికి ఆట స్థలం లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వేల రూపాయలు దోచు కుంటున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్దఎత్తు ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

కపిలేశ్వర ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం పలాస పురంలో వెలసిన చారిత్రక ప్రసిద్ధి చెందిన శ్రీకపిలేశ్వర ఆలయానికి సోంపేటకు చెందిన వారణాశి ధనలక్ష్మి ఆమె కుమారుడు శ్రీనివాస్ శనివారం 10,116 రూపాయలు విరాళంగా అంద ొజేశారు. సోంపేటకు చెం దిన వైసీపీ నేత రావాడ సతీష్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందించి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామస్తులు ధన లక్ష్మి, శ్రీనివాస్‌లను అభినందించారు.

ఐతమ్ అధ్యాపకులకు డాక్టరేట్

విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ కుమార్ సాహు కు భువనేశ్వర్ లోని ఉత్కల విశ్వవిద్యాలయం నుంచి ఆప్టిమల్ గార్డ్ ఛానల్ ఎస్టిమేషన్ మరియు అప్లికేషన్ టు వైర్ లెస్ సెల్యూలర్ నెట్ వర్క్ కు చెందిన పరిశోధనలో డాక్టరేట్ పట్టా ప్రదానం చేసిందని ఐతమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డాక్టరేట్ పట్టా పొందిన ప్రొఫెసర్ సాహుకు డైరెక్టర్ తోపాటుగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు, సి ఎస్ సి విభాగపు హెచ్ఒడి డాక్టర్ వై రమేష్ మరియు తోటి అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది అభినందించారు

వ్యాపారుల బరి తెగింపు..!

- ట్రాఫిక్ నిబంధనలు పట్టని వాహనాలు
- పట్టించుకోని యంత్రాంగం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణంలో హెూల్ సేల్ వ్యాపారుల బరితెగింపు రోజు రోజుకి పెరుగుతుంది. వారి వాహ నాలు లోడింగ్ అన్లోడింగ్ లో గాని ఇతరులకు సరు కులు అందించడంలో కానీ ట్రాఫిక్ నిబంధనలు అతి క్రమించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇటు మునిసిపల్ అధికారులు గానీ అటు పోలీసు యంత్రాంగం కానీ వీటిపై నిష్పక్షపాత చర్యలు చేప డితే తప్ప ఈ చర్యలు ఆగవున్నది స్పష్టంగా కనిపి స్తుంది. మున్సిపాలిటీలో ఏకైక ప్రధాన రహదారి పైన హెూల్ సేల్ వ్యాపారుల వాహనాలు రోడ్డుకు అడ్డంగా నిలప డంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థానిక నాయకులు అండదండలతో వ్యాపారులు బరితెగించి వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మా వెనక రాజకీయ అండ దండలు పుష్కలంగా ఉన్నాయని విర్రవీగుతున్నారనే చెప్పాలి. పరిస్థితులు వికటించి జరగరానిది జరిగితే అప్పుడు వీరి వెనక ఉన్న బలగం వీరు పెంచి పోషిం చిన బలం వెనుక రాదని వ్యాపారులు గ్రహించాలి. బస్సులు ప్రయాణికుల కోసం నిలపడంలో కూడా ఇతర వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ట్రాఫిక్ నియంత్రించాల్సిన పోలీస్ అధికా రులు షాపుల ముందు ఉండే వాహనాలకు ఫైన్ వేయడమే తప్ప నియమ నిబంధనలు పాటించిన పరిస్థితులు కనిపించడం లేదు. జిల్లా ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు వాహనాలకు ఫైన్ వెయిట్ మీద తప్ప వాటిని నిలిపివేసే స్థలాన్ని కేటాయిం చ డంలో పోలీస్ అధికారులు విఫలమ య్యారని చెప్పా లి. ఇటీవల బస్సులు అక్రమంగా నిలపడంతో 108 వాహనాలు వంటి వాటికి వెళ్లే దారి లేక గంటల తర బడి నిరీక్షించాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. దీనిపై కొందరు బిజెపి నాయకులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదులను ఉపసంహ రించుకోవాలని స్థానిక పోలీస్ అధికారి వారిని కోరడం ఇక్కడ ట్రాఫిక్ నియమ నిబంధనలకు అద్దం పదు తుంది. హెూల్సేల్ వ్యాపారులైతే వివిధ ప్రాంతాలకు వెళ్లే సరుకులను తరలించే వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యేలా చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు భారీ వాహ నాలను అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తుంటారు. వీటిపైన పోలీస్ అధికారులు చర్యలు చేపట్టటం లేదు. దీంతో వీరు విచ్చలవిడిగా రహదా రిపై వెళ్లే వాహనాలకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇది నిత్యకృత్యమైనప్పటికీ వ్యాపారులు మాత్రం మాది మాకు తెలుసులే అని పోలీసులను సముదాయించు కోవడంలో ఆంతర్యం ఏమిటో ప్రయాణికులు గ్రహిం చాలి. రహదారిపై ప్రయాణికులకు ఇబ్బందులు కల గకుండా పోలీసు వారు అటువైపు దృష్టి సారించకుం డా కేవలం రహదారిపై ఉన్న వాహనాలకు ఫైన్లు వేసి చేతులు దులుపుకోవడం విశేషం. శనివారం ఒక వాహనదారుడు రోడ్డుకు అడ్డంగా తన కారును ఉంచి హెూల్ సేల్ వ్యాపారి వద్ద నుంచి సామాన్లు తెచ్చుకుం టూ వాటిలో నింపుకుంటున్నారు. సుమారు 20 నిమి షాల పాటు కొత్తూరు, హిరమండలం, సరుబుజ్జిలి నుంచి వచ్చే వాహనాలు నిలిచిపోయాయి. పోలీస్ స్టేషన్కు మీటర్ల దూరంలో ఈ ఘటన జరిగిన ఇటు వంటి వాహనాలకు కనీసం ఫైన్ వేసే దాఖలాలు లేవు అంటే ఆ హెూల్సేల్ వ్యాపారికి పోలీసులకు ఉన్న లాలూచీ బయట పెట్టాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాల్సిన అధి కారులు పక్క చూపు చూసుకుంటూ దాటు వేయటం సరికాదని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆమదాలవలసలో ట్రాఫిక్ నియంత్రణ విషయమై నాయకులు, పాలకులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

సూపరిపాలనతో తొలి అడుగు ఇంటింటికి

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు టెక్కలి మండలంలో గూడెం పంచాయతీలో సవర సీతాపురం, గూడెం గ్రామాలో గండేటి భీమారావు ఆధ్వర్యంలో సుపరిపాలనతో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం ఎప్పుడు మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అమలు చేసిన ప్రతి పథకం కూడా అందుతుందని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి కావాలంటే కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమని దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్యాల శరత్ కుమార్, సాలాసి రాజారావు, తొంప హరిబాబు,పోకల బోగేష్, గండేటి వాసుదేవరావు, మన్యల శ్రీను,ఇసంపల్లి రాములు,జీ రామారావు, ఐ రాజులు, సిహెచ్ జడ్డెన్నా, గణపతి, ఇ దాసు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలుగా ఈశ్వరమ్మ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలుగా మండలం పట్టుపురం సర్పంచ్ మెట్ట ఈశ్వరమ్మను నియమిస్తూ తాజాగా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఈశ్వరమ్మ మాట్లాడుతూ తనకు మహిళా అధ్యక్ష పదవి అప్పజెప్పి మరింత బాధ్యతను పెంచారని, తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనునిత్యం పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. భర్త సింహాచలం కూడా మొదటి నుంచి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీకి విధేయుడుతగా పనిచేస్తూ వస్తున్నారు. అయితే తాను, తన భర్త సింహాచలం పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించడం హర్షనియమని, తనకు ఈ పదవి వచ్చేందుకు కృషిచేసిన టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ పేడాడ తిలక్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, మండల పార్టీ ప్రెసిడెంట్ సంపత్రావు హేమ సుందర రాజు, స్థానిక ఎంపీపీ రోనంకి ఉమామ మల్లేశ్వరరావు ,జడ్పిటిసి దుబ్బ వెంకటరావు లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కుద్దుగాంలో తొలి అడుగు పాల్గొన్న కలమట

విశాలాంధ్ర కొత్తూరు: మండలంలో కుద్దిగాం గ్రా మా పంచాయతీ వీరనారా యణ పురం గ్రామా పరిధిలో 'సూపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు పాతపట్నం మాజీ శాస నసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పా ల్గొన్నారు ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పదాకలను .ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో క్లస్టర్ ఇంచార్జి కుద్దిగాం గ్రామా సర్పంచ్ అచ్చుతరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మృతి చెందిన మాతృమూర్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బగ్గు పరామర్శ

విశాలాంధ్ర-పోలాకి: ఇటీవల అనారోగ్యంతో నెయ్యిల కులానికి చెందిన దువ్వరపు దానమ్మ మృతి 75. సంవత్సరాలు ఈమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ సదన్గా మృతి చెందినట్లు తెలిపారు. విషయము తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శుక్రవారం సాయంకాలం పోలాకిలో నివసిస్తున్న శ్రీకాకుళం జిల్లా నెయ్యల కుల సంఘం అధ్యక్షుడు దువ్వారపు గురునాథ్ కుటుంబీకులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితోపాటు తెలుగుదేశం మండల నాయకులు మిరి యాపల్లి వెంకట అప్పలనాయుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కర్ రావు జిల్లా పెద్దలు తదితరులు పరామర్శించారు.

ఫోటో: పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బగ్గు: 12ఎస్కెఎల్ఎం20

జీడి పరిశ్రమను సందర్శించిన తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి

విశాలాంధ్ర-పలాస: తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి టి. నరసింహ వెంకటేష్ శనివారం పలాస చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బృందానికి పలాస ఆర్డిఓ జి వెంకటేష్, పలాస తహసిల్దార్ ఈ కళ్యాణ్ చక్రవర్తి లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపల్ కార్యదర్శి ఇంగిలిగాం పారిశ్రామిక వాడలో గల అంతర్జాతీయ ప్రమాణాలతో తిరుపతి దేవస్థానం కు ఉత్పత్తి చేస్తున్న ఎస్.ఎస్.ఎస్ జీడిపప్పు ఉత్పత్తి కర్మగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జీడిపప్పు తయారీ విధానాన్ని నిర్వాహకులకు కార్మికులకు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఆర్ఐ ఖగేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వాసు దేవాలయాన్ని సందర్శించిన తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ

విశాలాంధ్ర-మందస: చారిత్రాత్మక వాసు దే వాలయాన్ని తమిళ నాడు ప్రిన్సిపల్ సెక్రటరీ టి. నరసింహన్ వెంకటేష్ ఐ.ఏ.ఎస్ శనివారం సంద ొర్శించారు. ఈ సందర్భంగా మందస తహసిల్దార్ మిస్కా శ్రీకాంత్ ఆయనకు మొక్కను బహుకరించి ఆహ్వానం పలికారు. ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తమిళనాడు అధికారులతో పాటు డిప్యూటీ తహసిల్దార్ కె.రామకృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీవీపీ మండల కన్వీనర్ గా రుతిక్ యాదవ్

విశాలాంధ్ర-టెక్కలి: ఏబీవీపీ టెక్కలి మండల కన్వీనర్ గా ముడిమంచి రుతిక్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యార్థుల కోసం ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థులు న్యాయం చేసే విధంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పనిచేస్తుందని తెలిపారు. అందులో నన్ను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రుతిక్ యాదవ్ ఎంపిక పట్ల ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ మోహన్, కొన్ని మురళి, శ్యామ్ విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.